పత్రికా ప్రకటన

## రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరుపై అవగాహన కలిగించడానికి
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ రెండవ ఎడిషన్

***టీ-షర్ట్ ఆవిష్కరించిన సన్రైజర్స్ హైదరాబాద్ సభ్యులు వివిఎస్ లక్ష్మణ్, టాం మూడీ, యూసఫ్ పఠాన్ మరియు సిద్ధార్థ్ కౌల్***

**హైదరాబాద్, ఏప్రిల్ 16, 2019**: మే 13-19 వరకూ పాటిస్తున్న ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహనా వారాన్ని పురస్కరించుకుని పిల్లలలో కంటి కాన్సర్ (రెటినోబ్లాస్టోమా) త్వరితంగా గుర్తించడంపట్ల అవగాహనను పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) మే 19వ తేదీన 'వైటథాన్' పరుగు రెండవ ఎడిషన్ నిర్వహిస్తున్నది. **ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)లో సన్రైజర్స్ హైదరాబాద్ బృంద సభ్యులు వివిఎస్ లక్ష్మణ్, టాం మూడీ, యూసఫ్ పఠాన్ మరియు సిద్ధార్థ్ కౌల్ వైటథాన్ టీ-షర్ట్ ఈరోజు ఆవిష్కరించగా, హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ అంజని కుమార్ వైటథాన్ మెడల్ ఆవిష్కరించారు.**

వైటథాన్ మొదటి ఎడిషన్ ద్వారా సేకరించిన నిదులవలన గత సంవత్సరం ఎల్విపిఇఐ 1147 రెటినోబ్లాస్టోమా కేసులకు ఉచిత చికిత్స అందించగలిగింది. ఈ సంవత్సరం 5000కు పైగా ఇందులో పాల్గొంటారని ఆశిస్తున్నారు. "అవగాహన మరియు చికిత్స లేకపోవడంవలన కంటి కాన్సరుతో ఏ బిడ్డా మరణించకూడదు," అన్నారు **వైటథాన్ 2019 అధికారిక అంబాసిడర్ వివిఎస్ లక్ష్మణ్.**

**పరుగు నెక్లస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజానుంచి ఉదయం 6 గంటలకు జండా ఊపడంతో మొదలవుతుంది.**

వైటథాన్ పరుగునుంచి సేకరించిన నిధులను రెటినోబ్లాస్టోమా బాధితులైన పేదపిల్లల చికిత్సకోసం మరియు భవిష్యత్తులో ఈ భయంకరమైన వ్యాధికి కొత్త చికిత్సా పద్ధతులను అన్వేషించడానికి వనరులకొరకు వినియోగించబడతాయి.

**పరుగు శ్రేణుల మరియు రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు:**

3 కె సరదా పరుగు – ? 500

5 కె (సమయానుగత పరుగు) – ? 750

10 కె (సమయానుగత పరుగు) – ? 900

రిజిస్టర్ చేసుకోవడానికి: https://www.ifinish.in/event_details/Whitathon_2019 లాగ్-ఇన్ అవండి.

రెటినో బ్లాస్టోమా ప్రస్తుతం ప్రబలంగా ఉన్న అరుదైన కాన్సరులలో ఒకటి. ఇది సర్వసాధారణంగా (90%) 3 సంవత్సరాలలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. గత దశాబ్దంలో, ఎల్విపిఇఐ రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000 కు పైగా రోగులకు చికిత్స చేసింది. ఈ రోగులలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు. ఎల్విపిఇఐ పేద రోగి కుటుంబానికి దీనిని ఉచితంగా అందిస్తున్నది. ప్రతి సంవత్సరం ఎల్విపిఇఐ 150 నుంచి 200 కొత్త కేసులకు చికిత్స చేస్తున్నది. ఇందులో 40% తుది దశలో ఉన్నవి మరియు 10% పూర్తి చివరి దశలో ఉన్నవి.

"పిల్లల కంటి పరీక్షలలో సమగ్ర కంటి పరీక్షను తప్పనిసరిగా భాగం చేయవలసిన సమయం వచ్చింది. వ్యాధి త్వరితంగా గుర్తించగలిగితే, అది నయమవుతుంది," అన్నారు **డా స్వాతి కలికి**, ఆక్యులర్ ఆంకాలజిస్ట్ మరియు హెడ్ – ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org